


## క్లుప్తంగా

### గ్రీన్‌బోర్డు బహూకరణ



ఖిలా వరంగల్: ప్రభుత్వ పాఠశాల్లో అనుభవమైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని స్థానిక కార్పొరేటర్ సిద్దం రాజు అన్నారు. వరంగల్ 39వ డివిజన్ కాశికుంట ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి ఎన్ఆర్ఐ ఫౌండేషన్ అందజేసిన రూ.35వేల విలువైన గ్రీన్ బోర్డులను కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. ఎస్ఎంసీ చైర్మన్ గౌతమి, పరమేశ్వర్, ఉపాధ్యాయులు అనిత, భిక్షపతి, టీవీ.అశోక్‌కుమార్, వాణి, మానస, పాల్గొన్నారు.

### బాధ్యతల స్వీకరణ



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ బయో టెక్నాలజీ విభాగం అధిపతిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శాస్త్రిని నియమిస్తూ కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు ఉత్తర్వులు జారీచేయగా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు విభాగం అధిపతిగా బాధ్యతలు నిర్వర్తించారు.

### మెడిసిన్‌లో సీటు సాధించిన విద్యార్థికి సాయం



కేయూ క్యాంపస్: మెడిసిన్‌లో సీటు సాధించిన రేగొండకు చెందిన విద్యార్థి సాత్వికకు కాకతీయ యూనివర్సిటీలో మహా ఆది సేవా సమితి ఆధ్వర్యంలో కేయూ అభివృద్ధి అధికారి ప్రొఫెసర్ రాంచంద్రం చేతులమీదుగా బుధవారం రూ.15వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఏసుదాసు, డాక్టర్ ఇషాక్ ప్రసాద్, డాక్టర్ సంకినేని వెంకట్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ గడ్డం కృష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### టై, బెల్టుల పంపిణీ



కరీమాబాద్: రంగశాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన బుధవారం టై, బెల్టులను పంపిణీ చేశారు. రంగశాయిపేటకు చెందిన తిరునహరి శ్రీధర్ తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు టై, బెల్టులు, ఐడీ కార్డులను పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఊటుకూరు అశోక్, తిరునహరి శ్రీధర్, శారద, శ్రవణ్‌కుమార్, ఉష, జ్యోతి, గౌతం పాల్గొన్నారు.

### శబరిమలలో పూజలు



హన్మకొండ చౌరస్తా: త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మరోసారి భారీ మెజారిటీతో విజయం సాధించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈమేరకు కేరళ శబరిమలలోని అయ్యప్ప ఆలయంలో బుధవారం 5వ డివిజన్ నాయకులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, డివిజన్ అధ్యక్షుడు బొల్లెపెల్లి పున్నంచందర్, శేష గిరిరావు, రమేష్, డాక్టర్ బింగి శ్రీనివాస్, పూర్ణచందర్, శ్రవణ్‌కుమార్, యాదవరెడ్డి, సుమన్, చింటూ, బాబురావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

### గౌరవ వేతనం పెంపుపై హర్షం

హన్మకొండ కల్చరల్: రాష్ట్రంలోని దేవాలయాల్లో ధూప, దీప నైవేద్య (డీడీఎన్) పథకం కింద ప్రతినెలా చెల్లిస్తున్న గౌరవవేతనాన్ని రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అర్చకులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ, డీడీఎన్ అర్చకులు వాసుదేవ శర్మ, మోహనశర్మ, సతీష్‌శర్మ, ప్రసాదశర్మ, గోపికృష్ణమా చార్యులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల సమాచార, పౌర సంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పట్నం మహేందర్‌రెడ్డిని అర్చకులు ఆశీర్వదించారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధాల రాఖీ

రాఖీ పర్వదినం అంటే ఆడపడుచులకు మహాఇష్టం. పుట్టింటికి వెళ్లి తమ అనుబంధాన్ని, ప్రేమానురాగాలను అన్నాతమ్ముళ్లతో పంచుకొని ఆనందంగా గడుపుతారు. నగరంలో ప్రజలు బుధవారం రాఖీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోదరులకు సోదరీమణులు రాఖీలు కట్టగా, అక్కాచెల్లెళ్లకు అన్నాతమ్ముళ్లు వస్త్రాలు, కానుకలు అందజేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



కేయూలో వీసీ రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావుకు రాఖీలు కట్టిన మహిళా ఉద్యోగినులు



హనుమకొండ భవానినగర్‌లోని సన్‌షైన్ స్కూల్‌లో బాలురకు రాఖీ కడుతున్న బాలికలు



రాఖీలు కడుతున్న ఆర్యవైశ్య మహిళలు



రాఖీలు కడుతున్న కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ విద్యార్థినులు



సుబేదారిలోని కాకతీయ హైస్కూల్‌లో..



హనుమకొండ రెడ్డికాలనీలోని ప్రోగ్రెస్ హైస్కూల్‌లో బాలురకు రాఖీ కడుతున్న బాలికలు



హసన్‌పర్తి: బెటాలియన్‌లో రాఖీ కడుతున్న వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు



శివనగర్‌లోని ఏకశిల డీజీ స్కూల్‌లో విద్యార్థులకు రాఖీ కడుతున్న విద్యార్థినులు



హసన్‌పర్తి: పాఠశాలలో బీజేపీ నాయకుల రక్షా బంధన్ వేడుకలు

## పోచమ్మతల్లికి బోనాల సమర్పణ

వరంగల్: నగరంలోని 14వ డివిజన్ ఏనుమాముల బాలాజీనగర్‌లో బ్రాహ్మణ పోచమ్మతల్లికి స్థానికులు బుధవారం బోనాలు సమర్పించారు. మహిళలు పెద్ద సంఖ్యలో బెల్లం సాకతో బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య, శివసత్తుల పూనకాలతో తరలివచ్చి అమ్మవారికి గాజులు, పట్టుచీరలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన, గ్రామ పెద్దలు పస్తం రాములు, తూర్పాటి సారయ్య, కరంచంద్, పత్రి సుభాష్, రాజపోషాలు, గోవింద్, రఘు, యాకయ్య, సతీష్, శ్రీను, రాజేష్ పాల్గొన్నారు.



వరంగల్: బోనాలతో ఆలయానికి వెళ్తున్న బాలాజీనగర్ వాసులు

**37వ డివిజన్‌లో..**

ఖిలా వరంగల్: శ్రావణమాసం సందర్భంగా వరంగల్ 37వ డివిజన్ శంభునిపేటలోని బుడగ జంగాల కాలనీలో బుధవారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, బోగి సురేష్, కర్నె రవీందర్, ఉల్పత్, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జేడీని కలిసిన టీఎన్జీఓస్ నాయకులు



ఆర్జేడీకి వినతిపత్రం ఇస్తున్న టీఎన్జీఓస్ నాయకులు

కాకోజీ సెంటర్ : పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ సత్యనారాయణను వరంగల్ టీఎన్జీఓస్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, పదోన్నతి కల్పించాలని ఆయనకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎన్జీఓస్ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గజ్జెల రాంకిషన్, వేణుగోపాల్, ఉపాధ్యక్షులు రామానుజ జగదీశ్వర్, గద్దల రాజు, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, విద్యాశాఖ ఫోరం అధ్యక్షుడు ఎస్‌బీ.శ్రీనివాస్, కార్యదర్శి పట్టపురి సోమయ్య, నాయకులు నాగేశ్వరరావు, భాస్కర్, యాదగిరి, భరత్, గణేష్ పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా

**అవయవ దానంపై అవగాహన**

కేయూ క్యాంపస్: జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల సందర్భంగా అవయవ దానంపై కాకతీయ యూనివర్సిటీ క్రీడా మైదానంలో తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్‌కు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ మరణాంతరం నేత్రదానం చేస్తే ఇద్దరికి చూపు ఇవ్వవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, సలహాదారులు రాజేంద్రప్రసాద్, పరికిపండ్ల వేణు, సంయుక్త కార్యదర్శి కేదారి, వెంకటేశ్వర్లు, నరేష్, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులు**

వరంగల్ చౌరస్తా: వరంగల్ పాత బీట్ బజార్లో వివిధ షాపుల్లో పనిచేస్తున్న గుమస్తా కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి వాపోయారు. ఈమేరకు కనీస వేతనాల క్యాంపెయిన్ సర్వేను పాత బీటుబజార్ నుంచి బట్టల బజారు మీదుగా సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, సర్వీస్, పని భద్రత, ఎక్కువ పని గంటలు, కనీస వేతనాలు అమలు కావడం లేదని సర్వేలో వెల్లడైందని వివరించారు. కార్యక్రమంలో నాయకులు గున్నాల ప్రభాకర్ ఉపేందర్, సాజియా, యాకుబ్ పాషా, దివ్య, సరిత, సౌమ్యశ్రీ పాల్గొన్నారు.

**బాధిత మహిళలకు అండగా సఖి**

హన్మకొండ చౌరస్తా: వరకట్నం, లైంగిక వేధింపులు, ఆడపిల్లల పట్ల వివక్ష, అబార్షన్ చేసుకోవాలనే వేధింపులతో మానసికంగా కృంగిపోయే బాధిత మహిళలు, బాలికలకు న్యాయ సహాయం, రక్షణ కల్పించడమే సఖి కేంద్రం లక్ష్యమని సఖి వన్‌స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ వినీల అన్నారు. హనుమకొండలోని 9వ డివిజన్ పరిధి కాకతీయ కాలనీలో అంగన్‌వాడీ టీచర్లు, స్థానిక మహిళలకు సఖి సేవలపై బుధవారం అవగాహన కల్పించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సఖి కేంద్రం కొనసాగుతోందని తెలిపారు. బాధిత మహిళలు 0870 -2452112 లేదా 181 టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారిణి జ్యోతి, లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి పాల్గొన్నారు.

**సామాజిక సేవే లయన్స్ లక్ష్యం**

హన్మకొండ: సామాజిక సేవే ప్రధాన లక్ష్యంగా లయన్స్ అంతర్జాతీయ సంస్థ కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆ సంస్థ మల్టీపుల్ మాజీ చైర్మన్ ఎల్‌సీఐఎఫ్ ఏరియా లీడర్ నరేందర్ రెడ్డి అన్నారు. లయన్స్ -320 ఎఫ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఎస్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 500మందికి పైగా వరద బాధితులకు బుధవారం నిత్యావసర సరుకుల కిట్లను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ జిల్లా గవర్నర్ ఎస్.వెంకటేశ్వరరావు, లయన్స్ మాజీ గవర్నర్లు కన్నా పరశురాములు, పొట్లపల్లి శ్రీనివాసరావు, డాక్టర్ సుధాకర్ రెడ్డి, చందర్, నాయకులు వనం గోపాల్‌రావు, రాంగోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జయశ్రీ, అజిత్ కుమార్ పాల్గొన్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు**

హన్మకొండ: రేరా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థలను నియంత్రించాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ కోరారు. హైదరాబాద్‌లోని రేరా రాష్ట్ర కార్యాలయంలో రేరా చైర్మన్ డాక్టర్ సత్యనారాయణను దామోదర్, సీసీఐ సాంబరాజు చక్రపాణి, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు ఎంబీం.రెడ్డి, హరిప్రియ బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు.

**మిషన్ 'ఈ-వేస్ట్' ఆవిష్కరణ**

హన్మకొండ అర్బన్: ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్‌కు దేశంలోనే తొలిసారిగా సెలెక్ట్ మొబైల్స్ ఆధ్వర్యంలో రూపొందించిన 'ఈ-వేస్ట్' మిషన్‌ను బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ..ఈవేస్ట్‌ను ఓ క్రమపద్ధతిలో సేకరించి, శాస్త్రీయంగా రీ సైకిల్‌కు తరలిస్తున్న సెలెక్ట్ మొబైల్స్ నిర్వాహకులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

**ప్రజలకు విద్యార్థులు జ్ఞానాన్ని పంచాలి**

హన్మకొండ: ప్రజలకు విద్యార్థులు జ్ఞానాన్ని పంచాలని కాకతీయ యూనివర్శిటీ ప్రొఫెసర్ నరసింహారెడ్డి అన్నారు. హనుమకొండ విద్యానగర్‌లోని సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డేను జరుపుకున్నారు. సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాల చైర్మన్ జయపాల్‌రెడ్డితో కలిసి విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పట్టాలను నరసింహారెడ్డి అందించి మాట్లాడుతూ ఎంచుకున్న వృత్తిలో రాణించాలన్నారు. ప్రిన్సిపాల్ రాజశ్రీ, అధ్యాపకులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ దేవేందర్, శ్రీనివాస్ రావు, రాజు, సుజాత, మనుశ్రీ, ఎంఎస్ శివాని, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రణధీర్ చౌదరి పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి చేయూత**

హసన్‌పర్తి: అనారోగ్య సమస్యలతో మరణించిన ముచ్చర్లకు చెందిన మట్టెడ ప్రదీప్ కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వెంకటేశ్వర్‌రెడ్డి చేయూతనిచ్చారు. మృతుడి కుటుంబాన్ని బుధవారం పరామర్శించి, బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందించారు. కార్యక్రమంలో శ్రీధర్, పోలు, రాజేష్, కర్ణాకర్, అనిల్, ప్రవీణ్, బాబు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి**

హన్మకొండ చౌరస్తా: మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 11వ తేదీన హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని టీఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతి పిలుపునిచ్చారు. ఈమేరకు 4, 5, 6, 9, 10వ డివిజన్ల మున్సిపల్ కార్మికులు ఆయా అడ్డాల వద్ద ధర్నా కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య, మున్సిపల్ జేఏసీ నాయకులు ధర్మరాజు, మహేష్, రఘు, బాబు తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం**

హసన్‌పర్తి: రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అరూరి రమేష్ అభివృద్ధి గురించి పట్టించుకోలేదని.. ఈక్రమంలో వచ్చే ఎన్నికల్లో ఆయనకు తగిన బుద్ధి చెబుతామని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్‌గౌడ్, మాజీ సర్పంచ్ దేవరకొండ అనిల్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని ఒకటవ డివిజన్‌లో పేరుకుపోయిన సమస్యలను ఎమ్మెల్యే పరిష్కరించడం లేదని వాపోయారు. పెగడపల్లి ప్రధాన రహదారి వద్ద బురదలో పూలు చల్లి బీజేపీ నాయకులు బుధవారం నిరసన తెలిపారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాంపెల్లి శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మాధవి, నాయకులు లింగయ్యయాదవ్, తాబేటి రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

**సహృదయ వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం**

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలోని సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఎంఎంయూ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వయో వృద్ధులకు హనుమకొండ మెడికల్ కేర్ యూనిట్ సభ్యులు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, యాకుబీ, చోటు, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, పాలకవర్గం సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ మదన్ మోహన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రత్యేక అలంకరణలో అయ్యప్ప దర్శనం**

కాజీపేట: కాజీపేట పట్టణంలోని శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామికి అర్చకులు బుధవారం ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. శ్రావణ మాసోత్సవ వేడుకల్లో భాగంగా అయ్యప్ప స్వామికి ఆలయ అర్చకుడు ఉడుతల శ్రీనివాస్ శర్మ.. నదీ జలాలతో అభిషేకం, అర్చనతో పాటు బంగారు తాపడంతో అలంకరణ చేశారు.

**బీఆర్ఎస్ పార్టీలో చేరికలు**

కాజీపేట: కాజీపేట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో పలువురు యువకులు మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి విజయ్‌భాస్కర్ ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ గెలుపు కోసం పని చేస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు.

**అంజన్న విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తి**

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీ రాంలీలా మైదానంలో శుక్రవారం నుంచి రెండు రోజులపాటు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలను కాలనీవాసులు నిర్వహిస్తున్నారు. శృంగేరి శారదా పీఠం ఆస్థాన పౌరాణికుడు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి పర్యవేక్షణలో విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు.

**మీ అభిమానానికి ధన్యుడిని : ఎమ్మెల్యే నరేందర్**

కాశిబుగ్గ: 'మీ అభిమానానికి ధన్యుడను.. మీకు సేవ చేయడం నా కర్తవ్యం, నా బాధ్యత' అని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 18వ డివిజన్ ఎస్ఆర్‌టీ, టీఆర్‌టీ కాలనీల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సీఎం కేసీఆర్ సహకారంతో మూడు నెలల్లో సుగమం చేసిన ఎమ్మెల్యేను కాలనీలవాసులు మంగళవారం రాత్రి సన్మానించారు.

**బీఎస్పీ నాయకుల అరెస్ట్**

మడికొండ: హలో బహుజన..' చలో సూర్యాపేట' కార్యక్రమానికి వెళ్లకుండా హనుమకొండ జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గం మడికొండ గ్రామానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు మల్లికార్జున్, వర్ధన్నపేట నియోజకవర్గ కార్యదర్శి వస్కుల ప్రవీణ్‌కుమార్‌ను మడికొండ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులతో బహుజనుల రాజ్యాధికారాన్ని ఎవరూ ఆపలేరని హెచ్చరించారు.

హసన్‌పర్తి: బీఎస్పీ తలపెట్టిన చలో సూర్యాపేట కార్యక్రమాన్ని పోలీసులు బుధవారం అడ్డుకున్నారు. ఈ మేరకు బీఎస్పీ వర్ధన్నపేట అధ్యక్షుడు చాతళ్ల వేణుగోపాల్, మండల అధ్యక్షుడు కృష్ణగౌడ్, నాయకులు మేకల అభినేష్, కరీం, ఇంద్రసేనాను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

హన్మకొండ చౌరస్తా: బహుజన సమాజ్ పార్టీ నాయకుడు వట్టె జానయ్య యాదవ్‌ను అక్రమంగా అరెస్టు చేశారంటూ హనుమకొండలోని అశోకా జంక్షన్‌లో మంత్రి జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఎస్పీ నాయకులు బుధవారం దహనం చేశారు. చలో సూర్యాపేటకు తరలివెళ్తున్న నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని వారు వాపోయారు. స్వేరో విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో రాజు, చక్రీ, మణి, మినాజ్, నితిన్, సాంబయ్య, మనోజ్, శుశ్రుత్, నాగరాజు పాల్గొన్నారు.

**చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి**

హసన్‌పర్తి: రోడ్డు ప్రమాదానికి గురైన ఓ వృద్ధుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఎంజీఎంలో బుధవారం మృతి చెందాడు. నగరంలోని పెగడపల్లికి చెందిన కొడిదల మల్లయ్య(62) ఈనెల 24న పెగడపల్లి డబ్బాల వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దాంతో తీవ్రంగా గాయపడిన మల్లయ్య ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుమారుడు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

## ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపికలు

వరంగల్ స్పోర్ట్స్: హనుమకొండ లష్కర్‌బజార్‌లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ మైదానంలో రెండు రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి పాఠశాల క్రీడల సమాఖ్య అండర్ -14, 17 బాలబాలికల క్రీడా ఎంపిక పోటీలు బుధవారం ముగిశాయి. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడాంశాలలో నిర్వహించిన పోటీల ముగింపు కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.